మానేరు
# జనత®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

24.2.2025 సోమవారం Monday | సంపుటి (Volume): 09 సంచిక (Issue) : 313 | పేజీలు : 8 Pages : 8 | Published from : Karimnagar



## విరాట్ అజేయ సెంచరీ

**పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం..**
**చాంపియన్స్ నుంచి ఆతిథ్య జట్టు అవుట్..!**

పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ అజేయంగా సెంచరీతో అజేయంగా నిలిచాడు. విరాట్‌కు ఇది వన్డేల్లో 51వ సెంచరీ కావడం విశేషం. 111 బంతుల్లో 100 పరుగులు చేసి నాటౌట్ నిలిచాడు.

# వైభవంగా దివ్యవిమాన స్వర్ణగోపుర మహాకుంభ సంప్రోక్షణ

**స్వర్ణగోపురాన్ని ఆవిష్కరించి సంప్రోక్షణ పూజలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు**





"రాష్ట్ర ప్రజలే కాకుండా యావత్ దేశప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన అద్భుతం ఆవిష్కృతం అయింది. భక్తుల నాలుగేళ్ల నిరీక్షణకు తెరపడింది. యాదగిరిగుట్ట నారసింహుడి దివ్యవిమాన స్వర్ణగోపురం సాక్షాత్కారం అయింది. స్వర్ణమయమైన దివ్యవిమాన గోపురం దేశంలోని పుణ్య నదీజలాలతో సంప్రోక్షణ చేసుకుని స్వామివారికి అంకితం అయింది. దేశంలోనే ఎత్తైన స్వర్ణగోపురంగా యాదగిరిగుట్ట నారసింహుడి దివ్యవిమాన స్వర్ణగోపురం చరిత్ర లిఖించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్వామివారి దివ్యవిమాన స్వర్ణగోపురం ఆవిష్కృతం అయింది. అనంతరం స్వర్ణగోపురంపై ఉన్న సుదర్శన చక్రానికి మహాకుంభాభిషేక సంప్రోక్షణ పూజలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు.. దివ్యవిమాన స్వర్ణగోపురాన్ని స్వామివారికి అంకితం చేశారు"



## కాంగ్రెస్ స్కాంలపై కేంద్రం మౌనమెందుకు?

రేవంత్‌కు బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తోంది

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

02

## బానిస మనస్తత్వంతో హిందువులపై దాడి

**హిందూ మత విశ్వాసాలపై అదేపనిగా విమర్శలు**

### విభజన, విచ్ఛిన్నమే వారి అజెండా

**విదేశీ శక్తుల దన్నుతో భారత్‌ను బలహీనపరిచే యత్నం**

**కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్**

**న్యూఢిల్లీ, జనతా న్యూస్:** ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాను విమర్శిస్తున్న ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. బానిస మనస్తత్వం ఉన్నవారు హిందూమత విశ్వాసాలపై అదే పనిగా దాడిచేస్తున్నారని

మిగతా 2 లో



### ఏఐ రంగంలో దేశం మరింత ముందుకెళ్లాలి

- మన్‌కీ బాత్‌లో మోదీ



## ప్రభుత్వాలు మారినా.. పాలన మారలే


**బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**ఆదిలాబాద్ జనతా న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా.. నాయకులు మారినా.. పాలన మాత్రం మారలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతో విసుగు చెందిన ప్రజలు.. మార్పు కోసం కాంగ్రెసను గెలిపిస్తే.. ఈ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ విధానాలనే

మిగతా 2 లో

## టన్నెల్ నిండా బురద.. సహాయక చర్యలకు ఆటంకాలు

- సొరంగం లోపల చిక్కుకున్న వారి పరిస్థితిపై తీవ్ర ఆందోళన
- టీబీఎం నుంచి 400 మీటర్ల వరకు కూరుకుపోయిన మట్టి, ఐరన్ షీట్లు
- నిమిషానికి 3500 లీటర్ల దాకా సొరంగంలోకి వస్తున్న ఊటనీరు
- సవాల్‌గా మారిన నీటి తొలగింపు
- 3 రోజులపాటు సహాయక చర్యలు కొనసాగితేనే పరిస్థితి కొలిక్కి!
- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, హైడ్రా ఆధ్వర్యంలో సహాయక చర్యలు



05

## రేవంత్.. కేసీఆర్‌ను జైల్లో వేస్తానన్న ప్రతిజ్ఞ మరిచావా..

**అవినీతి కేసుల్లో సాక్ష్యాలున్నా తాత్సారమేంటి?**

- వరి వేయొద్దన్న కాంగ్రెస్ సర్కారుకు ఉరే
- 25 వేల కొలువులకు నోటిఫికేషన్ వేసి.. 50 వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు..?
- పైరవీల కోసం ప్రజా భవన్‌కు టీఎన్జీవోలు
- పాలకులకు టీచర్ సంఘాల బాకా: బండి



02



### యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

02



## తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లు..

**కంపెనీల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**

**కీలక షరతు విధించిన టీజీబీసీఎల్**

**హైదరాబాద్ జనతా న్యూస్:** రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చేందుకు తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ మిటెడ్(టీజీబీసీఎల్) కసరత్తు ప్రారంభించింది. ప్రభుత్వం ఆదేశించిన రీతిలో కొత్త బ్రాండ్లను విక్రయించేందుకు అనుమతులు ఇవ్వనున్నారు. ఈ అనుమతుచ్చే

మిగతా 2 లో

# బానిస మనస్తత్వంతో హిందువులపై దాడి

మొదటి పేజీ తరువాయి

ధ్వజమెత్తారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓ వర్గం నేతలు హిందూమతాన్ని అవహేళన చేస్తున్నారని, విదేశాల దన్నుతో దేశాన్ని బలహీనపరచాలని చూస్తున్నారని మండిపడ్డారు. మహాకుంభమేళా నిర్వహణ ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేస్తోందన్నారు. ఇది భావి తరాలకు ఐక్యతాచిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. 'హిందూ విశ్వాసాన్ని ద్వేషించేవారు శతాబ్దాలుగా అక్కడక్కడా ఉంటూనే ఉన్నారు. వీరికి మద్దతివ్వడం ద్వారా విదేశీ శక్తులు కూడా మన దేశాన్ని, మతాన్ని బలహీనపరచాలని చూస్తున్నాయి. సమాజాన్ని విభజించి ఐక్యతను బద్దలు కొట్టడమే వారి ఎజెండా' అని మోదీ విమర్శించారు. కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై మమత, అఖిలేశ్, ఖర్గే విమర్శలు చేసిన నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మహాకుంభమేళాను విజయవంతం చేయడంలో పారిశుద్ధ కార్మికులు, పోలీసుల కృషి ఎనలేనిదన్నారు. వేల మంది వైద్యులు, వలంటీర్లు అంకిత భావంతో, సేవాస్ఫూర్తితో పనిచేస్తున్నారని కొనియాడారు.



## ఏఐ రంగంలో దేశం మరింత ముందుకెళ్లాలి

**- మన్‌కీ బాత్‌లో మోదీ**

కృత్రిమ మేధ వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో ఈ సాంకేతికతను వినియోగించుకొని దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రతి నెలా చివరి ఆవారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధ వినియోగం గురించి ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో ఓ ఉపాధ్యాయుడి కృషిని ప్రత్యేకంగా అభినందించారు. అంతరిక్ష రంగంలో ఏటా పురోగతి సాధిస్తున్నామన్నారు. ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తిచేయడం దేశానికే గర్వకారణం అని మోదీ కొనియాడారు. అంతరిక్షశాస్త్ర సరిహద్దులను అధిగమించాలనే దేశ బలమైన సంకల్పానికి ఇది నిదర్శనమని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో దాదాపు 460 ఉపగ్రహాలను లాంచ్ చేసినట్లు తెలిపిన ఆయన.. అంతరిక్ష రంగంలో ఏటా పురోగతి సాధిస్తున్నామన్నారు. చంద్రయాన్ విజయం దేశానికి ఎంతో గర్వకారణం అని తెలిపారు. అంతరిక్ష రంగంపై యువత కూడా ఆసక్తి చూపుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇస్రో బృందంలో మహిళా శాస్త్రవేత్తల భాగస్వామ్యం పెరగడం అనేది ఇటీవల సాధించిన విజయాల్లో ఒకటన్నారు. "ఇటీవల ఏఐ సదస్సులో పాల్గొనేందుకు పారిస్‌కు వెళ్లాను. కృత్రిమ మేధ రంగంలో భారత్ సాధించిన పురోగతిని ప్రపంచం ప్రశంసించింది. తాజాగా తెలంగాణ ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ గిరిజన భాషలను పరిరక్షించడంలో మాకు సాయం చేశారు. ఏఐ సాధనాలను ఉపయోగించి కొలామి భాషలో పాటను కంపోజ్ చేశారు" అని మోదీ అన్నారు.
అంతరిక్షం లేదా ఏఐ అయినా భాగస్వామ్యం పెరుగుతోందని ప్రధాని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి జీవితాల్లో స్ఫూర్తి నింపేందుకు ఒక రోజు తన సోషల్ మీడియా ఖాతాను వారికే అంకితం చేస్తామన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగం రూపకల్పనలో మహిళల పాత్ర గురించి ఆయన కొనియాడారు.

# ప్రభుత్వాలు మారినా.. పాలన మారలే



మొదటి పేజీ తరువాయి

అనుసరిస్తూ ప్రజా సమస్యలను గాలికొదిలేసిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తున్న ఏకైక జాతీయ పార్టీ బీజేపీ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 14 నెలలైనా ఇప్పటికీ ప్రజలు, కార్మికులు, రైతులకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎంలు మారినా పాలన మాత్రం అదే విధంగా ఉందని విమర్శించారు.

# యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



హైదరాబాద్: రాష్ట్రంలో యూరియాకు కొరత లేదని, రైతులు ఆందోళనకు గురికావద్దని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. యూరియా నిల్వలు, అవసరాలపై ఆవారం వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. కృత్రిమంగా ఎవరైనా కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు 8.54 లక్షల టన్నుల మేరకు యూరియా రావాల్సి ఉం. ఇప్పటివరకు 6.81 లక్షల టన్నుల మేరకే సరఫరా అయింది. రాష్ట్రానికి అవసరమైన యూరియాను కేంద్రం వెంటనే సరఫరా చేయాలి. తెలంగాణ భాజపా నేతలు ఈ విషయంలో విమర్శలు మాని రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలి. పంటకాలం ప్రారంభం నుంచే యూరియాపై రాష్ట్ర ప్రభుత్వం నిత్యం సమీక్షిస్తూ కొరత లేకుండా చర్యలు తీసుకుంటోంది" అని తుమ్మల వివరించారు. వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కాలేదు: ఎన్‌ఐహెచ్ఎస్ఏడీతెలంగాణలోని వనపర్తి జిల్లా మదనాపూర్‌లో ఈ నెల 20న మరణించిన కోళ్లకు ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా (బర్డ్‌ఫ్లూ) నిర్ధారణ కాలేదని మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ ఎనిమల్ డిసీజెస్ (ఎన్ఐహెచ్ఎస్ఏడీ) సంస్థ ఆవారం స్పష్టం చేసిం. గ్రామంలో మృతిచెంన వాటిలోంచి ఐదు కోళ్ల నమూనాలను పరీక్షల కోసం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అధికారులు భోపాల్‌లోని ఎన్ఐహెచ్ఎస్ఏడీకు పంపించారు. అక్కడి ప్రయోగశాలలో పరిశీలించిన శాస్త్రవేత్తలు.. ఆ కోళ్లవి సాధారణ మరణాలేనంటూ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచిఘోష్‌కు నివేక పంపించారు.

# తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లు..



మొదటి పేజీ తరువాయి

విషయంలో గతేడాది గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఆచితూచి ముందుకెళ్లేలా టీజీబీసీఎల్ ప్రణాళికలు రూపొంచిం. రాష్ట్రంలో ప్రస్తుతం అందుబాటులో లేని విదేశీ మద్యం, దేశీ తయారీ విదేశీ మద్యం, బీర్ల కంపెనీలు తమ బ్రాండ్ల ఉత్పత్తులను అమ్ముకోవడానికి దరఖాస్తులను స్వీకరించనుం. టీజీబీసీఎల్‌లో నమోదు కాని కొత్త కంపెనీల నుంచి తాజాగా దరఖాస్తులను ఆహ్వానించిం. మార్చి 15లోగా ఆబ్కారీ భవన్‌లోని టీజీబీసీఎల్ ఎండీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించేందుకు కంపెనీలకు అవకాశం కల్పించింది. నిర్ధారణ పత్రాలు జతచేయాలి..దరఖాస్తుదారులకు టీజీబీసీఎల్ కీలకమైన షరతు ఫించిం. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో తమ ఉత్పత్తులను విక్రయిస్తున్న కంపెనీలు అక్కడి బెవరేజెస్ కార్పొరేషన్‌ల నుంచి సర్టిఫికెట్లను తీసుకురావాలని స్పష్టంచేసిం. తమ బ్రాండ్లను నాణ్యతా ప్రమాణాల మేరకు విక్రయిస్తున్నట్లు, మద్యం విక్రయాలపై ఎలాంటి ఆరోపణలు లేవనే నిర్ధారణ పత్రాలను దరఖాస్తుతో జతపరచాలని సూచించిం. మరోవైపు కొత్త కంపెనీల నుంచి వచ్చే దరఖాస్తులను పదిరోజులపాటు ఆన్‌లైన్‌లో ఉంచి అభ్యంతరాలను స్వీకరించాలని నిర్ణయించిం. ఒకవేళ ఆయా కంపెనీలపై ఏవైనా అభ్యంతరాలొస్తే విచారణ జరిపిన అనంతరమే అనుమతులిచ్చే విషయంలో తునిర్ణయం తీసుకోనుం. ఇప్పటికే నమోదై తమ బ్రాండ్లను సరఫరా చేస్తున్న కంపెనీలు.. కొత్త బ్రాండ్లను తీసుకురావాలని యోచించినా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిం.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్

## నేడు నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాలలో పర్యటన



**హైదరాబాద్ :** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి తరఫున స్వయంగా ప్రచారం చేపట్టనున్నారు. సోమవారం ఒక్కరోజే ఏకంగా మూడు జిల్లాలు పర్యటించి ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నిజామాబాద్‌కు చేరుకుని అక్కడి ప్రచార సభలో పాల్గొననున్నారు.
అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాలకు చేరుకుని అక్కడి ప్రచార సభలో మాట్లాడతారు. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. ఈ మూడు జిల్లాల్లో సభలను ఆయా జిల్లాలకు చెందిన పట్టభద్రులు, కార్యకర్తలతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలుపు కోసం నాలుగు ఉమ్మడి జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇక సీఎం రేవంత్ సైతం దిగనుండటంతో ఎన్నిక రసవత్తరంగా మారింది.

### గురుకులాల పనివేళల మార్పునకు సీఎం అంగీకారం

**- గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు: పీఆర్‌టీయూటీఎస్**

హైదరాబాద్: గురుకుల పాఠశాలల పనివేళలు గత విద్యా సంవత్సరం మాదిరిగా ఉదయం 9కి ప్రారంభించేలా టైంటేబుల్ మార్పునకు సీఎం రేవంత్‌రెడ్డి అంగీకరించారని పీఆర్‌టీయూ టీఎస్ తెలిపిం. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్‌రెడ్డి, సంఘం మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, గుండు లక్ష్మణ్ ఆదివారం సీఎంను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మోడల్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనం అంంచాలని కోరగా సీఎం అంగీకరించి..ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి సంఘం మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ స్కాంలపై కేంద్రం మౌనమెందుకు?

**రేవంత్‌కు బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తోంది**

**బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**



హైదరాబాద్, ఫిబ్రవరి 23 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్కాంలకు పాల్పడుతున్నా కేంద్రం పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సాక్ష్యాధారాలతో తాము ఫిర్యాదు చేసినా మౌనంగా ఎందుకు ఉంటోందని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తోందని, పరోక్షంగా కాపాడే యత్నం చేస్తోందన్నారు. సరైన సమయంలో రేవంత్ బీజేపీలో చేరతానని హామీ ఇవ్వడంవల్లే కేంద్రం ఆయన్ను కాపాడుతుందన్న అనుమానం కలుగుతోందన్నారు. ఇంతకుముందు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదంపై ఆగమేఘాలమీద స్పందించిన కేంద్రం.. సుంకిశాల ప్రాజెక్టులో రిటైనింగ్ వాల్ కూలిన ప్రమాదంతోపాటు తాజాగా ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన పెను ప్రమాదాలపై కనీసం స్పందించడంలేదని కేటీఆర్ చెప్పారు. కేంద్రం విడుదల చేసిన రూ.1337 కోట్ల కేంద్ర పట్టణాభివృద్ధి, పురపాలకశాఖ నిధులను రేవంత్ తన సొంత బావమరిదికి కట్టబెడుతూ అమృత్ పథకంలో స్కాం వివరాలను తానే వెళ్లి సాక్ష్యాలు అందించినా కేంద్రం స్పందించడం లేదని ఆరోపించారు.

# జేఈఈ మెయిన్ పేపర్-2 ఫలితాలు విడుదల

## పలు కేటగిరీల్లో టాపర్లుగా ఏపీ అభ్యర్థులు

హైదరాబాద్: జేఈఈ మెయిన్ పేపర్-2 తొలి విడత ఫలితాలు ఆవారం వెల్లడయ్యాయి. కేవలం ఇద్దరికి మాత్రమే 100 పర్సంటైల్ దక్కిం. దేశవ్యాప్తంగా ఎన్ఐటీల్లో బీఆర్క్ సీట్లకు పేపర్-2ఏ, బీప్లానింగ్ సీట్లకు 2బీ పేపర్ నిర్వహించారు. పేపర్-2ఏకు 63,481 మంది దరఖాస్తు చేసుకోగా.. 44,144 మంది పరీక్ష రాశారు. పేపర్-2బీకి 28,335 మంకి గాను 18,596 మం హాజరయ్యారు. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) ఫలితాలు విడుదల చేసింది. పేపర్-2ఏలో మహారాష్ట్రకు చెందిన పట్నే నీల్ సందేశ్, 2బీలో మధ్యప్రదేశ్‌కు చెందిన సునిధి సింగ్ 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. పేపర్-2ఏలో తెలంగాణలో 99.9796 పర్సంటైల్‌తో సాకేత్ వేంపల్లి, ఏపీలో 99.9524 పర్సంటైల్‌తో బేతు యశ్వంత్ సాయి మొదటి స్థానం పొందారు. పేపర్-2బీలో ఏపీలో 99.9892 పర్సంటైల్‌తో కాలా సాయి సృజన, తెలంగాణలో 99.7042 పర్సంటైల్‌తో మున్నూర్‌నాయక్ అభయ్‌కౌటిల్య టాపర్లుగా నిలిచారు.

# టికెట్‌పై కనిపించదు.. కట్టాల్సిందే..

**ఎలక్ట్రిక్ బస్సుల్లో గ్రీన్‌ట్యాక్స్ పేరిట అదనపు వసూలు**

**ఎక్స్‌ప్రెస్‌లో రూ.10, మిగతా వాటిలో రూ.20 చొప్పున**




**హనుమకొండ :** తెలంగాణ ఆర్టీసీ ఇటీవల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతూ ఆధునికతను సంతరించుకుంటోం. ఇంధన భారాన్ని తగ్గించుకోవడంతోపాటు పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశంతో వీటిని అందుబాటులోకి తెస్తోం. అయితే, ఈ బస్సుల్లో గ్రీన్ ట్యాక్స్ పేరుతో టికెట్‌పై అదనపు ఛార్జీ వసూలు చేయడంపై ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.10, మిగతా వాటిల్లో రూ.20 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు. పైగా ఈ సమాచారాన్ని టికెట్‌పై ముద్రించడంలేదు. తరచూ ప్రయాణించే వారికి మాత్రమే ఈ అదనపు ఛార్జీ గురించి తెలుస్తోం. దీంతో చెప్పకుండా ఎందుకు వసూలు చేస్తున్నారని కండక్టర్‌లతో వాగ్వాదానికి దిగుతున్నారు. గతంలో టికెట్‌పై బస్ ఛార్జీలతోపాటు టోల్‌గేట్, సెస్ ఛార్జీల వివరాలు ముద్రించేవారు. వరంగల్ రీజియన్‌లో ప్రస్తుతం 74 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ నడిపిస్తోం. హైదరాబాద్ రూట్లలో డీజిల్ బస్సులను తగ్గించి వీటిని తిప్పుతోం. ఇందులో 19 డీలక్స్, 34 ఎక్స్‌ప్రెస్, 21 సూపర్ లగ్జరీ ఉన్నాయి. ఇందులో వరంగల్ నుంచి హైదరాబాద్‌కు డీలక్స్ బస్సుకు రూ.260 ఛార్జీ కాగా రూ.280, ఎక్స్‌ప్రెస్ బస్సులకు రూ.200 అయితే రూ.210, సూపర్ లగ్జరీ బస్సులకు రూ.300 అయితే రూ.320 వసూలు చేస్తున్నారు. ఈ విషయంపై ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ డి.విజయభానును వివరణ కోరగా.. 'ఎలక్ట్రిక్ బస్సుల్లో టికెట్‌పై గ్రీన్ ట్యాక్స్ అదనంగా పడుతుం. ఇ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోం. టికెట్‌పై ఈ విషయాన్ని ముద్రించేలా ఉన్నతాధికారులతో మాట్లాడతాం" అని తెలిపారు.

# టన్నెల్ నిండా బురద.. సహాయక చర్యలకు ఆటంకాలు



- సొరంగం లోపల చిక్కుకున్న వారి పరిస్థితిపై తీవ్ర ఆందోళన
- టీబీఎం నుంచి 400 మీటర్ల వరకు కూరుకుపోయిన మట్టి, ఐరన్ షీట్లు
- నిమిషానికి 3500 లీటర్ల దాకా సొరంగంలోకి వస్తున్న ఊటనీరు
- సవాల్‌గా మారిన నీటి తొలగింపు
- 3 రోజులపాటు సహాయక చర్యలు కొనసాగితేనే పరిస్థితి కొలిక్కి!
- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, హైడ్రా ఆధ్వర్యంలో సహాయక చర్యలు
- 2.5 మీటర్ల ఎత్తున పేరుకున్న బురద
- సహాయక చర్యలపై సీఎం ఆరా
- సీఎం రేవంత్‌కు రాహుల్ ఫోన్
- కార్మికులను రక్షించేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ వదులుకోవద్దని సూచన

**మహబూబ్‌నగర్ :** శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. టన్నెల్ లోపల ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు చిక్కుకోవడంతో.. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలు, హైడ్రా, ఇండియన్ ఆర్మీ, స్పెషల్ బెటాలియన్ల ఆధ్వర్యంలో శనివారం రాత్రి 10.30 గంటల నుంచి సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. ఆదివారం సాయంత్రం వరకు మూడు బృందాలు లోపలికి వెళ్లాయి. అయితే సొరంగంలో దాదాపు 2.5 మీటర్ల నుంచి 3 మీటర్ల ఎత్తున బురద పేరుకుపోవడం, నిమిషానికి 3500 లీటర్ల వరకు ఊటనీరు వస్తుండటం, ప్రమాదం జరిగిన తర్వాత పేరుకుపోయిన నీరు నిల్వ ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. దాదాపు 13 కిలోమీటర్ల వరకు విద్యుత్తు సరఫరాను, వైఫైని పునరుద్ధరించగా.. అక్కడి వరకు ఆక్సిజన్ సరఫరా నిర్విరామంగా కొనసాగుతోంది. టన్నెల్ లోపల ఇరుకుగా ఉండటం, దిగువన బురద కారణంగా అడుగు తీసి అడుగు వేయలేని స్థితి ఉండటంతో.. సహాయక చర్యలకు ఎక్కువ బృందాలను తీసుకెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) నుంచి దాదాపు 400 మీటర్ల వరకు మట్టి కూరుకుపోయిందని సహాయక చర్యల్లో పాల్గొని తిరిగివచ్చిన వారు చెబుతున్నారు. దీంతో లోపల చిక్కుకున్నవారి పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని భావిస్తున్నారు. పెద్ద ఎత్తున బురద పేరుకుపోవడం, వారు ఉన్న వైపునకు గాలి సరఫరా లేకపోవడం, ప్రమాదం జరిగి దాదాపు రెండు రోజులు అవుతుండటంతో అందరిలోనూ ఆందోళన నెలకొంది. లోపలికి వెళ్లివచ్చిన వారు కూడా.. సహాయక చర్యలు పూర్తయి, టన్నెల్‌లో చిక్కుకున్నవారి వద్దకు వెళ్లాలంటే కనీసం మూడు రోజుల సమయం పడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం మూడో బృందంలో మధ్యాహ్నం ఒంటి గంటకు టన్నెల్ లోపలికి వెళ్లి సాయంత్రం 6.40 గంటలకు బయటకు వచ్చారు. అక్కడ నెలకొన్న పరిస్థితి ప్రకారం ఎన్ని రోజులు పడుతుందో స్పష్టంగా చెప్పలేమన్నారు. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని, చిక్కుకున్న వారిని కాపాడుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.



### నిర్విరామంగా డీ వాటరింగ్ ప్రక్రియ..

సహాయక చర్యలకు ప్రధానంగా బురద, నీరు అడ్డంకిగా ఉండడంతో డీ వాటరింగ్ చేయడం సవాల్‌గా మారింది. లోపలికి వెళ్లివచ్చిన రెస్క్యూ బృందాల్లోని సభ్యులు కూడా ఇదే విషయం చెబుతున్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు నిల్వ ఉన్న బురద నీటిని తరలించడం కష్టంగా మారిందని అంటున్నారు. ఇప్పటికే డీ వాటరింగ్ కోసం అక్కడ 150 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటార్ ఉండగా, మరో 100 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మోటార్‌ను బిగించారు. నిమిషానికి దాదాపు 4500 లీటర్ల నీటిని బయటకు తోడుతున్నారు. పేరుకుపోయిన మట్టి.. లూజ్ బురదగా మారితే దానిని కూడా డీ వాటరింగ్‌లో భాగంగానే బయటకు తరలించే ప్రయత్నం చేస్తే సహాయక చర్యల్లో వేగం పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అయితే టన్నెల్ ఇరుకైనది కావడం కూడా సమస్యగా మారింది. టన్నెల్ దాదాపు 9 మీటర్ల వ్యాసంతో ఉంటుంది. ఇందులో ఎయిర్ పంపింగ్ కోసం పైపు లాంటి వ్యవస్థ ఉంటుంది. కిందివైపు.. పైపులు, విద్యుత్తు సరఫరా లైన్లు, మట్టి తరలించడానికి కన్వేయర్లు ఉంటాయి. ఈ ఇరుకు సొరంగంలోకి ఎక్కువ మంది వెళ్లి పనిచేయడానికి లేదా ఎక్స్‌కవేటర్లు, పెద్ద మెషినరీ వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనడానికి అవకాశం లేదు. కేవలం 50 నుంచి 60 మంది మాత్రమే వెళ్లి పనిచేయడానికి వీలుంటుంది. సొరంగం లోపల బురద పేరుకుపోవడంతో.. సహాయక బృందాలు అందులోకి దిగి నడవడం కోసం తడకలను, లూజ్ బురద ఎక్కువగా ఉంటే అందులో నుంచి వెళ్లేందుకు థర్మకోల్ తెప్పలను, ఊటనీరు ఎక్కువగా వస్తే రక్షణ కోసం ట్యూబ్‌లను సహాయక బృందాలు లోపలికి తీసుకెళ్లాయి. మట్టికి అడ్డుగా ఐరన్ షీట్లు, రాడ్లు పడడంతో.. వాటిని కట్ చేయడానికి కట్టర్లు, గ్యాస్ సిలిండర్లు, విద్యుత్తు సరఫరా నిలిచిపోతే ఇబ్బంది కాకుండా డీజిల్ జనరేటర్లను తీసుకెళ్లారు.

### మంత్రులు, అధికారుల సమీక్షలు..

సహాయక చర్యలను పరిశీలించడానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఆదివారం ఉదయం 10.30గంటలకు జేపీ గెస్ట్‌హౌసకు వచ్చారు. అక్కడే అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. మంత్రి జూపల్లి దాదాపు ఐదు గంటలపాటు టన్నెల్‌లోనే ఉండి సహాయక చర్యలను పరిశీలించారు. మరోవైపు సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సంబంధిత విభాగాలతో ఆరా తీశారు. కార్మికులను రక్షించేందుకు అన్నివిధాలా ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులకు సూచించారు. కాగా, సహాయక బృందాలకు సహకారం అందించేందుకు సికింద్రాబాద్ బైసన్ డివిజన్ ఇంజనీర్ టాస్క్‌ఫోర్స్ (ఈటీఎఫ్) బృందాలు కూడా ఆదివారం రంగంలోకి దిగాయి.

### సహాయక చర్యల్లో వందల మంది..

సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యల్లో భాగంగా భారత సైన్యం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతోపాటు రెండు ఆర్మీ హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచారు. ఎన్డీఆర్ఎఫ్ నుంచి 120 మంది సహాయక చర్యల్లో పాల్గొంటుండగా, ఎస్డీఆర్ఎఫ్ నుంచి 70 మంది, సింగరేణి రెస్క్యూ టీం నుంచి 35 మంది, హైడ్రా నుంచి 15 మంది పాల్గొంటున్నారు. నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ సీఎస్ అరవింద్‌కుమార్, ఐఏఎస్ శ్రీధర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, నాగర్‌కర్నూలు కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్లు సుదీశ్‌కుమార్, ప్రసన్న, పవన్, అగ్నిమాపక శాఖ నుంచి ఆర్ఎఫ్ హరినాథ్‌రెడ్డి, సింగరేణి రెస్క్యూ టీం చీఫ్ కలందర్ తదితరులు పాల్గొంటున్నారు. మొదటి టీంలో కేవలం 8 మంది మాత్రమే సొరంగంలోకి వెళ్లగా, రెండో టీంలో 23 మంది, మూడోసారి దాదాపు 50 మంది లోపలికి వెళ్లారు. జేపీ, రాబిన్ కంపెనీలు విద్యుత్తు, ఎయిర్, వాటర్, డీవాటర్ ప్రక్రియను పరిశీలిస్తున్నారు. సాయంత్రం 6.40గంటలకు మంత్రి జూపల్లితోపాటు పది మంది బయటకు వచ్చారు.

## స్త్రీ సంక్షేమానికి మరిన్ని పథకాలు

- జిల్లా కేంద్రాల్లో మహిళలకు పెట్రోల్ బంకులు
- వనిత ఘనత చాటేలా 3 రోజులు ఉత్సవాలు
- సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్:** తెలంగాణలో మహిళా సంక్షేమానికి మరిన్ని పథకాలను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోం. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో వనిత ఘనత చాటేలా మూడు రోజులు వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించిం. మార్చి 8న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మహిళాసభ ఏర్పాటుచేయాలని యోచిస్తోం. అలాగే, జిల్లా కేంద్రాల్లో మహిళలకు పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను ఇప్పించేందుకు వీలుగా చమురు సంస్థలతో సమాలోచనలు చేస్తోం. పట్టణ, గ్రామీణ స్వయం సహాయక బృందాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొంస్తోం. స్త్రీ సంక్షేమ పథకాలపై చర్చించడంతోపాటు మహిళా నోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు మంత్రి సీతక్క నేతృత్వంలో కమిటీ ఏర్పాటైం. ఈ కమిటీలో సభ్యులుగా ఐఏఎస్ అధికారులు అనితా రామచంద్రన్, శైలజారామయ్యర్, దివ్య దేవరాజన్ ఉన్నారు.రాయితీ చెక్కులు.. స్టాళ్ల ఏర్పాటు–నోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల పదవీ విరమణ ప్రయోజనాలను పెంచనుం. అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, సహాయకులకు రూ.లక్ష చొప్పున ఇవ్వనుంది.– స్వయం సహాయక బృందాలకు వడ్డీ రాయితీ చెక్కులు, అంగన్‌వాడీ సిబ్బం, మహిళా సంఘాల సభ్యులకు చీరలు అందజేయనుం.మార్చి 6, 7న రెండు రోజుల పాటు సరస్ ఉత్సవాలు నిర్వహించి, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. 8న బహిరంగ సభ నిర్వహిస్తారు.– తెలంగాణలోని ప్రధాన రైల్వేస్టేషన్లలో స్వయం సహాయక సంఘాల స్టాళ్లు ఏర్పాటుచేస్తారు.

## రేవంత్.. కేసీఆర్‌ను జైల్లో వేస్తానన్న ప్రతిజ్ఞ మరిచావా..

- వరి వేయొద్దన్న కాంగ్రెస్ సర్కారుకు ఉరే
- 25 వేల కొలువులకు నోటిఫికేషన్ వేసి..
- 50 వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు..?
- పైరవీల కోసం ప్రజా భవన్‌కు టీఎన్జీవోలు
- పాలకులకు టీచర్ సంఘాల బాకా: బండి



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో పౌరుషం, చీమూ నెత్తురు చచ్చిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "రేవంత్‌రెడ్డి గారూ.. బిడ్డ పెళ్లి నాడు కేసీఆర్ మిమ్మల్ని అరెస్టు చేసి జైల్లో వేయించినప్పుడు.. మిత్తితో చెల్లిస్తానని ప్రతిజ్ఞ చేశారు కదా..? మరి ఇప్పుడు మీరే సీఎం. కాళేశ్వరం, డ్రగ్స్, కార్ రేస్, ఫోన్‌ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్ కుటుంబం పాత్ర ఉందని, ఆధారాలున్నాయని మీరే చెప్పారు. 14 నెలలైనా ఎందుకు అరెస్టు చేయలేదు..? మీలో పౌరుషం చచ్చిపోయిందా..? లేక ఢిల్లీలో మీ పార్టీ పెద్దలతో కేసీఆర్ డీల్ కుదుర్చుకున్నందుకు ఆయన కుటుంబాన్ని వదిలిపెడుతున్నారా?" అని నిలదీశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వరంగల్, మంచిర్యాల జిల్లా మందమర్రిలో సంజయ్ మాట్లాడారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఉద్యోగ విరమణ చేయబోతున్న 10 వేల మందికి బెనిఫిట్స్ (రూ.11వేల కోట్లు) ఇచ్చే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని.. అందుకే ఉద్యోగ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచబోతున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని సగం దోచుకున్నారని, మిగిలిన సగాన్ని కాంగ్రెస్ దోచుకుంటోందని విమర్శించారు.

### నదుల్లో నీరున్నా.. వాడుకోలేదు..

రెండో పంటకు వరి వేయొద్దంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మరి ఏ పంట వేయాలో స్పష్టం చేయాలని సంజయ్ డిమాండ్ చేశారు. ఏ పంట వేయాలో ప్రణాళిక లేకుండా వరి వేయొద్దంటే ఎలా అని ప్రశ్నించారు. రెండు పంటలకు నీళ్లు ఇవ్వాల్సింది పోయి, నీళ్లు లేవని చెప్పడమేంటని మండిపడ్డారు. వర్షాలు పుష్కలంగా పడి నదుల్లో నీరున్నా రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనం వల్ల వాడుకోలేకపోయారని విమర్శించారు. కృష్ణా జలాలను కేసీఆర్ ఏపీకి దోచిపెడితే.. ఇప్పుడు రేవంత్ కూడా అదే పనిచేస్తున్నారని మండిపడ్డారు. వరి వేయవద్దన్న కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెసకు పడుతుందని హెచ్చరించారు. వరి వేస్తే రైతులకు ఉరేనన్న కేసీఆర్‌కు ప్రజలు ఓటుతో ఉరి వేశారని చెప్పారు. శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ సమాజం బీజేపీని మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మనకు ఓట్లు వేయని వారి కోసం మనమెందుకు పోరాడాలని కార్యకర్తలు అడుగుతుంటే సమాధానం చెప్పలేకపోతున్నామన్నారు. 25 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 50 వేల ఉద్యోగాలను ఎలా ఇచ్చిందో అర్థం కావట్లేదన్నారు. ఉపాధ్యాయ సంఘాలు పాలక పార్టీలకు కొమ్ము కాస్తూ.. టీచర్ల సమస్యలను గాలికొదిలేస్తున్నాయని ఆరోపించారు. టీఎన్జీవోలు పైరవీల కోసం ప్రజాభవన్‌కు వెళుతున్నారని విమర్శించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై పోరాడేది బీజేపీయేనని.. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సంజయ్ కోరారు.

## విద్యుత్ ప్లాంట్ల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ: భట్టివిక్రమార్క



**హైదరాబాద్:** రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థ(జెన్‌కో) పరిధిలోని ప్లాంట్లలో ఏవైనా సాంకేతిక సమస్యలతో ఉత్పత్తి నిలిచిపోతే వీలైనంత తొందరగా పునరుద్ధరణ చర్యలు తీసుకోవడానికి డైరెక్టర్, చీఫ్ ఇంజినీర్లతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశించారు. ఏ సమస్య ఎదురైనా పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ కమిటీ నిర్దిష్ట గడువులోగా బోర్డుకు నివేక సమర్పించాలని ఆయన సూచించారు. ఉత్పత్తి పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తిచేసి.. సంస్థకు నష్టం రాకుండా చూడాలన్నారు. ఆవారం ప్రజాభవన్‌లో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ కేంద్రంలో పెండింగ్ పనులను వేగంగా పూర్తిచేయించాలని ఆదేశించారు. ఒకటో యూనిట్‌లో గతంలో కాలిపోయిన జనరేటర్ మరమ్మతులకు టెండర్ పిలిచామని, పనులు పురోగతిలో ఉన్నాయని చీఫ్ ఇంజినీర్ పి.వి.శ్రీనివాస్ తెలిపారు. ఇలాంటి ఘటన జరిగినప్పుడు విద్యుదుత్పత్తికి ఆటంకం కలగకుండా అదనపు పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను భట్టివిక్రమార్క ఆదేశించారు. విద్యుత్తు కేంద్రంలో నాన్ టెక్నికల్ ఉద్యోగాల్లో ఐటీడీఏ ద్వారా స్థానిక గిరిజనులను నియమించాలని సూచించారు. విద్యుదుత్పత్తికి వాడుతున్న బొగ్గు నుంచి వస్తున్న బూడిదతో ఇటుకల తయారీ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఈ ఇటుకలను సరఫరాచేస్తే యువతకు మేలు చేకూరుతుందన్నారు.

## భాజపాకు సహకరించేందుకే ఎన్నికలకు దూరంగా భారాస : మంత్రి శ్రీధర్‌బాబు



**కరీంనగర్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థికి సహకరించేందుకు భారాస పోటీకి దూరంగా ఉందని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. ఆవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. "ఈ ఎన్నికలతో ఎవరితో ఎవరున్నారనే తేలిపోయిం. బీసీలకు న్యాయం చేసేందుకు 42% రిజర్వేషన్ కల్పించాలని మా ప్రభుత్వం నిర్ణయించిం. దీనిపై భాజపా వైఖరిని స్పష్టం చేయాలి. రాజ్యాంగ సవరణ చేస్తారా..? చేయరా..? చెప్పాలి. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చేశగా ఇప్పటికే 56 వేల ఉద్యోగాలిచ్చాం. గత ప్రభుత్వం తప్పిదంతో నిలిచిపోయిన ఒక డీఏను ఉద్యోగులకు అంంచాం. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయం" అని శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజేందర్‌రావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.

# ఆపిల్ లేదా ఆపిల్ జ్యూస్.. ఆరోగ్యానికి ఏది మంచిది..

ఆపిల్స్ కు అనేక వ్యాధులను నివారించే శక్తి ఉంది. అందుకే దీన్ని క్రమం తప్పకుండా తినాలని వైద్యులు చెబుతున్నారు. ఇటీవల ఆపిల్ వినియోగం తగ్గుతున్నప్పటికీ, దానిని తినడానికి ఇష్టపడే వ్యక్తులు ఇప్పటికీ ఉన్నారు. అయితే, చాలా మంది ఆపిల్ పండ్లు తినడం మంచిదా లేదా ఆపిల్ జ్యూస్ తీసుకోవడం మంచిదా అని ఆలోచిస్తారు. ఈ రెండు పద్ధతుల్లో ఏది ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉందో ఇప్పుడు తెలుసుకుందాం..

సాధారణంగా, ఆరోగ్య నిపుణులు ఆపిల్ రసం కంటే పండ్లు తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరమని చెబుతారు. ఆపిల్ తినడం వల్ల ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. కానీ, తరచుగా జ్యూస్ తయారు చేసి తాగడం వల్ల చక్కెర జోడించడం వల్ల కేలరీలు గణనీయంగా పెరుగుతాయి, ఇది ఆరోగ్యానికి మంచిది కాదు.

అలాగే, ఆపిల్ రసంలో ఫైబర్ ఉండదు. కానీ ఆపిల్లలో ఇనుము పుష్కలంగా ఉండటం వల్ల, అవి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. ప్రతిరోజూ ఎరుపు లేదా ఆకుపచ్చ ఆపిల్ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

### ఆరోగ్యానికి ఏది మంచిది?

ఆపిల్ తొక్కలలో ఉండే పెక్టిన్, ఇతర జీర్ణ ఎంజైములు జీర్ణక్రియకు సహాయపడతాయి. మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను నివారిస్తాయి. కానీ, ఆపిల్ రసం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి కాలేయంపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల, ఆపిల్ రసం కంటే పండ్లు తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. వీలైనన్ని ఎక్కువ పండ్లు తినండి, ఇది ఆరోగ్యానికి చాలా మంచిది.






## చాట్‌జీపీటీ దుర్వినియోగం..
### వీరి ఖాతాలపై నిషేధం

కృత్రిమ మేధ ఆధారిత మోడల్ చాట్‌జీపీటీ సేవలు అందించే సంస్థ ఓపెన్‌ఏఐ కీలక నిర్ణయం తీసుకుంది. తాము అందిస్తున్న సేవల్ని దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే చైనా, ఉత్తర కొరియాకు చెందిన అనేక మంది వినియోగదారులు వీటిని వినియోగించకుండా నిషేధం విధించింది. ఓపెన్‌ఏఐ చెందిన ఏఐ మోడల్ చాట్‌జీపీటీ వినియోగించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. చిటికెలో సమాధానాలు ఇస్తూ యూజర్లను ఆశ్చర్యపరుస్తోంది. అయితే, చాలా మంది ఈ సేవల్ని దుర్వినియోగం చేస్తున్నట్లు ఓపెన్‌ఏఐ గుర్తించింది. కొందరు వినియోగదారులు నిఘా, ఇతర హానికరమైన ప్రయోజనాల కోసం ఏఐ సాంకేతితకతను వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కంపెనీ ప్రకటించింది. దేశీయంగా, అంతర్జాతీయంగా సమాచారాన్ని మార్చేందుకు ఈ చాట్‌బాట్ సేవల్ని వినియోగించిన వారిపై చర్యలకు దిగినట్లు తెలిపింది. మరోవైపు చాట్‌జీపీటీ వినియోగంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. చైనా ప్రభుత్వం తన సొంత పౌరులను అణచివేసేందుకు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసేందుకు ఈ కృత్రి మేధను వాడుతోందని తెలిపింది. మాతో పాటు (అమెరికా), మిత్రదేశాల భద్రతకు ముప్పు కలిగించడానికి ఎత్తులు వేస్తోందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఏఐ విభాగంలో పోటీ ఇచ్చేందుకు ఇప్పటికే పలు సంస్థలు ముందుకొస్తున్నా చాట్‌జీపీటీకి ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. ఓపెన్‌ఏఐ చాట్‌బాట్‌కు వారానికి 400 మిలియన్ల మంది యాక్టివ్ యూజర్లు ఉన్నారు. ప్రస్తుతం 40 బిలియన్ డాలర్ల వరకు నిధులు సమకూర్చేందుకు తాజాగా చర్చలు జరుపుతోంది.

## రోజుకు లక్ష దాటిన జెప్టో కేఫ్ ఆర్డర్లు

### కంపెనీ సీఈఓ అదిత్ పలిచా

ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ జెప్టో రోజువారీ ఆర్డర్ల సంఖ్యలో రాణిస్తోంది. కేఫ్ ఆఫరింగ్స్ కోసం కొత్తగా తీసుకొచ్చిన "జెప్టో కేఫ్" సేవల్లో సైతం వృద్ధి నమోదు చేసుకుంది. దీని నుంచి వచ్చే ఆర్డర్ల సంఖ్య తాజాగా లక్ష మైలురాయిని చేరింది. ఈ విషయాన్ని కంపెనీ సీఈఓ అదిత్ పలిచా 'ఎక్స్' వేదికగా తెలిపారు. "జెప్టో కేఫ్ రోజువారీ ఆర్డర్ల సంఖ్య లక్షకు చేరింది. కేఫ్ ఆఫరింగ్స్‌లోనూ రాణించడం అంత సులభం కాదు. అనేక సవాళ్లు ఉన్నప్పటికీ సాధించాం. దీని కోసం మా బృందం ఎంతో శ్రమించింది. కస్టమర్ల ఆదరణ వల్లే ఇదంతా సాధ్యమైంది. దేశీయ క్విక్ కామర్స్ రంగంలో ఇది విప్లవానికి నాంది పలుకుతుందని విశ్వసిస్తున్నా" అని ఆదిత్ పలిచా అన్నారు. ఆర్డర్ల సంఖ్యలో సరికొత్త మైలురాయిని చేరుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. మరోవైపు కేవలం 10 నిమిషాల్లో ఫుడ్ డెలివరీలు అందించేందుకు క్విక్ కామర్స్ సంస్థలు పోటీ పడుతున్నాయి. బ్లింకింట్ బిస్ట్రో పేరిట ఈ తరహా సేవలు అందిస్తుంటే, స్విగ్గీ ఏమో.. 'బోల్ట్' పేరిట కేవలం 10 నిమిషాల్లోనే వినియోగదా రులకు ఆహార పదార్థాలను డెలివరీ సేవలందిస్తోంది. ఇక బెంగళూరుకు చెందిన స్టార్టప్ స్విష్ సైతం తాజాగా ఈ విభాగంలో అడుగు పెట్టింది. స్నాక్స్, పానీయాలు, భోజనంతో పాటు ఇతర వస్తువుల్ని పది నిమిషాల్లో డెలివరీలు అందిస్తోంది. అంతే కాదు కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ కిచెన్ సేవల్ని నిర్వహిస్తోంది.




### అసలేంటీ జెప్టో కేఫ్..

దేశంలోని ప్రధాన నగరాల్లో స్నాక్స్, కాఫీ, టీ, పానీయాలను 10నిమిషాల్లో డెలివరీ చేసే సర్వీసే జెప్టో కేఫ్. పేస్ట్రీ, స్నాక్స్.. ఇలా మొత్తం 148 రకాల ఫుడ్ ఆప్షన్లు ఇందులో ఉంటాయి. వీటికి ఆదరణ రోజురోజుకూ పెరుగుతుండటంతో ఈ సేవల్ని మరింతగా విస్తరించాలని ఆ సంస్థ చూస్తోంది. వచ్చే ఏడాదిలో ఐపీఓకు రావాలని సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే.

# పరీక్షల ముందు ఇలా చదవండి..

త్వరలో తెలుగు రాష్ట్రాల్లో బోర్డు పరీక్షలు మొదలు కాబోతున్నాయి. రెండు రాష్ట్రాల్లో కలిపి గత సంవత్సరం సుమారు 10 లక్షల మంది పదో తరగతి, 12 లక్షల మంది ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. ఈ సంవత్సరం కూడా దాదాపు అంతే సంఖ్యలో విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. సమగ్రమైన ప్రణాళిక, సమయ నిర్వహణతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని విద్యా నిపుణులు చెబుతున్నారు. బోర్డు పరీక్షల మార్కులు ఉన్నత విద్యా అవకాశాలను నిర్ణయిస్తాయి. ప్రిపరేషన్ బాగుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పరీక్షా హాల్‌లో సమయం సరిపోతుంది. అలాగే సరైన స్టడీ ప్లాన్, రివిజన్, మాక్ టెస్టులు రాయడం వల్ల బాగా గుర్తుంటాయి. టాపర్ల టిప్స్ అనుసరించడం, తప్పులు తగ్గించడం ఉత్తమ ఫలితాలకు దోహదం చేస్తాయి. పరీక్షలకు ఉన్న ఈ కొద్ది రోజుల్లో స్మార్ట్ వర్క్ ముఖ్యం అంటున్నారు నిపుణులు...



### ప్లానింగ్ ముఖ్యం

1. తప్పక చదవాల్సిన చాప్టర్లను గుర్తించండి. బోర్డు పరీక్షలలో ఎక్కువ స్కోరింగ్ టాపిక్స్ తెలుసుకోండి.
2. రోజువారీ టైమ్ టేబుల్ తయారు చేసుకోండి. ప్రతి రోజు చదవడానికి ఖచ్చితమైన సమయాన్ని కేటాయించండి.
3. చిన్న చిన్న లక్ష్యాలను నిర్ధారించుకోండి. కష్టమైన సబ్జెక్టులో ఒక్కో రోజు ఒక హార్డ్ ఛాప్టర్, ఈజీ చాప్టర్ లేదా ముఖ్యమైన టాపిక్స్ పూర్తిచేయండి.
4. సమయం వృథా చేయొద్దు. మొబైల్, టీవీ వంటి దృష్టి మళ్లించే విషయాలను తగ్గించాలి.
5. కనీసం 6-8 గంటలు నిద్ర ముఖ్యం.

### మంచి మార్కుల చిట్కాలు

6. సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోండి. ముఖ్యమైన పాయింట్లు, ఫార్ములాలు, డయాగ్రామ్స్ ఒక దగ్గర రాసుకోండి.
7. రివిజన్ చేయండి. ఒకే విషయాన్ని పదే పదే చదివితే మరచిపోయే ప్రసక్త లేదు.
8. పాత ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయండి. గత 5-10 ఏళ్ల ప్రశ్నపత్రాలను రాసి ప్రాక్టీస్ చేయండి. అకడమిక్ పరీక్షల్లో ఇవే దాదాపుగా రిపీట్ అవుతుంటాయి.
9. పరీక్షల్లో టైమ్ మేనేజ్‌మెంట్ ముఖ్యం. మాక్ టెస్ట్ రాయడం ద్వారా లోటుపాట్లను అధిగమించవచ్చు.

### సబ్జెక్టుకు ఒక వ్యూహం

10. మేథ్స్ రోజూ ప్రాక్టీస్ చేయాలి. రోజుకు కనీసం 10-15 ముఖ్యమైన లెక్కలు సాల్వ్ చేయండి.
11. సైన్స్ విషయంలో ఫార్ములాలు, డయాగ్రామ్స్, ఈక్వేషన్స్, రియాక్షన్స్ ఒక దగ్గర రాసుకుని ప్రాక్టీసు చేయండి.
12. సోషల్ స్టడీసలో డేట్స్, ఈవెంట్స్ ముఖ్యం. కథల మాదిరిగా చదివి అర్థం చేసుకోవడం ఉత్తమం.
13. ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టుల్లో వ్యాకరణం ప్రాక్టీస్ చేయండి. ముఖ్యమైన వ్యాకరణ నియమాలను రాసి చదవండి.
14. స్మార్ట్ స్టడీ మెథడ్స్ ఉపయోగించండి.

### పరీక్ష రోజు

15. తక్కువ ఒత్తిడితో చదవండి. కొండను ఎత్తుకుంటున్నట్లుగా కాకుండా ఆసక్తిగా చదవండి.
16. ఒత్తిడిని తగ్గించుకోవడానికి రోజుకు 10 నిమిషాలు ధ్యానం, యోగా వంటివి చేయండి.
17. ఆకుకూరలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ వంటి పోషకాహారాన్ని పెంచండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా మెదడు చురుకుగా ఉంటుంది.
18. పరీక్ష ముందు రోజు కొత్త విషయాలు చదవొద్దు. రివిజన్ మాత్రమే చేయాలి.
19. పరీక్ష రోజు ప్రశాంతంగా ఉండండి. సమయం కంటే ముందే హాల్‌కు చేరుకోండి. ఇతరులు ఎలా చదివారు, ఎంత చదివారు అనే విషయాలపై చర్చ వద్దు. ప్రశాంతంగా ప్రశ్నపత్రం చదివి సమాధానాలు రాయండి.

### సమాధానాలు రాసేప్పుడు

1. ప్రశ్నను పూర్తిగా చదవండి. తొందరలో తప్పుగా అర్థం చేసుకోవద్దు. ముఖ్యంగా 'ఎక్స్‌ప్లెయిన్, కంపేర్, డిస్క్రైబ్' వంటి పదాలు గమనించండి.
2. టైమ్ ప్లానింగ్ ముందే చేసుకోండి. చిన్న ప్రశ్నలకు తక్కువ సమయం, దీర్ఘ సమాధానాలకు ఎక్కువ సమయం పక్కాగా పాటించండి. బాగా వచ్చు కదా అని చిన్న ప్రశ్నకు ఎక్కువ సమయం తీసుకుని చివర్లో ఇబ్బంది పడొద్దు.
3. స్పష్టమైన, క్రమబద్ధమైన రాత ముఖ్యం. సమాధానాన్ని పాయింట్స్‌గా రాయండి. ఎక్కువ పేరాలు అన్నట్లు కాకుండా లాజికల్ ఫ్లోలో ఉండేలా చూసుకోండి.
4. ముఖ్యమైన పాయింట్లకు అండర్‌లైన్ చేయండి. ఆయా పదాలను హైలైట్ చేయడం వల్ల పరిశీలకుడు సమాధానం స్పష్టంగా చూడగలుగుతాడు.
5. తగిన డయాగ్రామ్స్, చార్ట్‌లు వాడండి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, జాగ్రఫీ వంటి సబ్జెక్టులకు సరైన పటాలు, డయాగ్రామ్స్ గీయండి.
6. తప్పులు తగ్గించేందుకు స్పష్టమైన భాష వాడండి. అపరిపక్వమైన పదజాలం, క్లిష్టమైన వ్యాకరణాన్ని ఉపయోగించ వద్దు.
7. లెక్కలు, సైన్స్‌ల్లో స్టెప్ బై స్టెప్ ఆన్సర్ రాయండి. నేరుగా సమాధానం రాయకుండా, ప్రతి స్టెప్ చూపించి రాయడం వల్ల పూర్తి మార్కులు వస్తాయి.
8. మినిమమ్, మాగ్జిమమ్ లిమిట్స్‌లో రాయండి. రెండు మార్కుల ప్రశ్నకు 10 లైన్లు రాయడం, 5 మార్కుల ప్రశ్నకు 3 లైన్లు రాయడం తప్పు. సరిపడే సమాచారం అందించండి.
9. చివర్లో సమాధానాలు చెక్ చేసుకోండి. తప్పులు సవరించుకునేందుకు చివరి 5-10 నిమిషాలు కేటాయించండి.
10. పేపర్‌ను క్లీన్‌గా ఉంచండి. అర్థం కాని రాత, ఎక్కువ సార్లు కొట్టివేతలు, స్క్రిబ్లింగ్ ఉండకుండా చూసుకోవాలి.

## వైభవంగా దివ్యవిమాన స్వర్ణగోపుర

# 'మహాకుంభ సంప్రోక్షణ

యాదగిరిగుట్ట : రాష్ట్ర ప్రజలతో పాటు యావత్ దేశప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన స్వర్ణగోపుర కల సాక్షాత్కారం అయింది. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాదగిరిగుట్ట నారసింహుడి స్వర్ణగోపురం ఆవిష్కృతం అయింది. స్వర్ణగోపురానికి ఏర్పాటు చేసిన పరదాలను సీఎం రేవంత్ రెడ్డి కిందికి దించి దివ్యవిమాన స్వర్ణగోపురాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాకుంభాభిషేక సంప్రోక్షణ పూజలు చేసి దివ్యవిమాన స్వర్ణగోపురాన్ని స్వామివారికి అంకితం చేశారు. వానమామలై పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు నల్లంతిఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యుల అర్చకత్వంలో అర్చకులు మహాకుంభ సంప్రోక్షణను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సరిగ్గా ఉదయం 11:54 గంటలకు మూల నక్షత్రం, వృషభ లగ్నంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంప్రోక్షణ జరిపి దివ్యవిమాన స్వర్ణగోపురాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. నేరుగా కొండపైన ప్రధానాలయ ఈశాన్య దిశలో ఏర్పాటు చేసిన యాగశాలకు చేరుకుని మహాపూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం ఉత్తర రాజగోపురం నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెట్ల మార్గం గుండా దివ్యవిమాన స్వర్ణగోపురంపైకి చేరుకుని మహాకుంభ సంప్రోక్షణ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి.. రోడ్డు మార్గంలో హైదరాబాద్ వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ హనుమంతరావు, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, ఆలయ ఈవోఎన్. భాస్కర్ రావు, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ అమిత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నీరా కేఫ్ ను ఎత్తివేస్తే ఆందోళన చేస్తాం

**గౌడ సంఘాలతో ఏకీకరణతో ఉద్యమిస్తాం**

**నీరా కేఫ్ ను సందర్శించిన**

**వి. శ్రీనివాస్ గౌడ్, ఎలికట్టే**

**విజయకుమార్, గౌడ్ అంబాల నారాయణ గౌడ్**




**హైదరాబాద్ :** హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో ఏర్పాటు చేసిన నీరా కేఫ్ ను ఎత్తివేయడానికి కుట్ర జరుగుతున్నదని...దీనిని అడ్డుకుంటామని మాజీమంత్రి నిరసనల శ్రీనివాస్ గౌడ్, గౌడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయకుమార్ గౌడ్, గౌడ ఐక్యవేదిక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ లు స్పష్టం చేశారు. ఆదివారం నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ను సందర్శించి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.
గౌడకులస్తులు ఆత్మ గౌరవం తో పాటు, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కుల వృత్తులను ప్రోతహించేందుకు గత టీఆర్ఎస్ ప్రభుత్వం నీరా కేఫ్ ఏర్పాటు చేసారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 50 వేల వృత్తి దారులు ప్రత్యక్షంగా వృత్తి చేస్తూ స్వచ్ఛమైన ప్రకృతి సిద్ధమైన పానీయాన్ని నీరా గా ప్రజలకు ఆరోగ్యం కోసం అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. గౌడులు అర్థికముగా నిలదొక్కుకొనుటకు గౌడ కులస్తులు మాత్రమే నీరా , గీయాలనీ, అమ్మాలని జీ,ఓ తీసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలనిమంచి ఆలోచన చేసిందని చెప్పారు. నెక్లెస్ రోడ్డులో ఏర్పాటు చేసిన నీరా కేఫ్ విషయంలో కొందరు ప్రభుత్వాన్ని తప్పు దారి పట్టించి ప్రైవేటు వ్యక్తులు సాధినం చేసుకోవడానికి పన్నాగం పన్నారాని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని విరమించుకోవాలని వారు కోరారు. సోమవారం గౌడ సంఘాలతో చర్చించి భవిష్యత్తు కార్యక్రమం చేపడుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బబ్బూరు భిక్షపతి గౌడ్, బాను గౌడ్, పొల్గిన్నారు.

# 2 రోజులు విద్యాసంస్థలకు సెలవు

**26వ తేదీ బుధవారం శివరాత్రి సెలవు**

జనగామ : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల అనగా ఫిబ్రవరి 26 వ తేదీ బుధవారం రోజున మహా శివరాత్రి పండుగ. ఈ పండుగ హిందువులకు ఎంతో విశిష్టత కలిగి ఉంది. ప్రత్యేకమైన ఈ పండుగ సందర్భంగా ప్రభుత్వం తెలంగాణలోని అన్ని విద్యాసంస్థలకు ఈనెల 26వ తేదీన సెలవు ప్రకటించింది. ఇక 27న తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎం.ఎల్.సి. స్థానాలకు ఎన్నికలు ఆయా ఎంపిక చేసిన జిల్లాల్లో జరుగుతాయి . కాబట్టి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలకు ఫిబ్రవరి 27వ తేదీ గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

# అక్షరమే ప్రసన్న హరికృష్ణ ఆయుధం

## ప్రసన్న హరికృష్ణ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి





**కరీంనగర్, ఫిబ్రవరి 23:** అక్షరమే ఆయుధంగా అక్షర సేద్యం చేస్తున్న వ్యక్తిగా మీ ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలిచి ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. ఆదివారం రాత్రి కరీంనగర్‌లోని జ్యోతిరావు పూలే మైదనాంలో పట్టభద్రుల సింహగర్జన పేరున సభ జరిగింది.ఈ సభలో ఆయన మాట్లాడుతూ సమాజంపై పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలన్నారు. ప్రసన్న హరికృష్ణ మీ అందరి కుటుంబ సభ్యుడని, సమాజం పట్ల, పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి అని వెల్లడించారు. పట్టభద్రుల సమస్యలపై ఎవరికి అవగాహన ఉందో, ఎవరికి స్పష్టత ఉందో అన్న విషయాన్ని గుర్తించి వారికి ఓటు వేయండని ఆయన కోరారు. మీరందరు గ్రాడ్యుయేట్స్ మీకు మీ సమస్యలు ఏమిటో తెలుసు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. గత 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రులకు సరైన న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల బరిలో నిలిచి మీ ముందుకు వచ్చాను. నిరుద్యోగుల సమస్యల పై స్పష్టత,అవగాహన ఉన్న వ్యక్తిగా, పది లక్షల స్టూడెంట్స్‌తో అనుబంధం పెంచుకున్న వ్యక్తిగా, రాష్ట్రంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రావాడానికి కృషి చేసేన వ్యక్తిగా తనకు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలల్లో తొలి సారిగా ముఖ్యమంత్రి ప్రచారానికి రావడాన్ని ఆయన ఏద్దేవ చేసారు. విద్యారంగాన్ని కార్పొరేటర్ వ్యక్తుల చేతుల్లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖకు మంత్రి కూడ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. విద్యావ్యవస్థలు బాగుపడాలంటే ప్రతి వ్యక్తిలో అ తపన ఉండాలి. ఆస్తులను కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి తమ ఆస్తులు కాపాడుకుంటు విద్యారంగాన్ని వ్యాపార రంగంగా, ఆదాయ వనరులుగా మార్చుకుంటారన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పట్టభద్రులైన మీ అందరికి వాస్తవాలు తెలుసు, నిజాలను గ్రహించాలన్నారు. నిరుద్యోగుల, ఉద్యోగుల, పట్టభద్రుల సమస్యలను ప్రశ్నిస్తు, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటా ఇస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ప్రసన్న హరికృష్ణ ఇచ్చిన మాటా మరిచే వ్యక్తి కాదని, మీ బిడ్డ మాట తప్పే వ్యక్తి అంతకంటే కాదని. మీలో ఒక్కడిగా, మీ అన్నగా, తమ్ముడిగా, మీ వాడిగా ఆదరించి ఆశీర్వదించమని కోరారు. . మీ సమస్యల పరిష్కారంలో అవకాశం కల్పించమని విజ్ఞప్తి చేసారు. ఈ సింహ గర్జనలో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్,బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవి, నాయకులు విక్రమ్, విఠల్ తదితరులు పాల్గోన్నారు.




# పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల..ప్రణవ్**

**హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కో-ఆర్డినేటర్ లతో ప్రత్యేక సమావేశం**



హుజురాబాద్, ఫిబ్రవరి 23 జనతా న్యూస్: ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరును ఓటు వేసేలా చూడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలకు సంభందించిన ముఖ్యమైన ఎన్నిక అని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మెజారిటీ ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ బలోపేతం చేస్తే, బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులతో పాటు 317 జీవోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగకల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని, ఇటీవల దావోస్ పర్యటనలో లక్షా డెబ్బై వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని దీనిద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయనీ తెలిపారు.సోమవారం జరిగే పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ ఎన్నికలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి హుజురాబాద్ నుండి మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ పమేలా సత్పత**



కరీంనగర్, ఫిబ్రవరి 23: పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ కేంద్రంలో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసలిటేషన్ సెంటర్ ఈనెల 24 వరకు ఓటు వేయాలని సూచించారు. వోటింగ్ పూర్తి ఐయ్యేంత వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను డీఆర్డీఓ, నోడల్ ఆఫీసర్ శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చర్ డీడీ శ్రీనివాసరావు, యాదగిరి, ఇతర అధికారులు ఉన్నారు.
ఫెసిలిటేషన్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. అధికారులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.

# సిద్దిపేట వివాహంలో... విదేశీయుల సందడి

**ఫిన్లాండ్ నుండి వివాహానికి హాజరైన యువజంట**

**జపాన్ నుండి వివాహ మహోత్సవానికి హాజరైన తోషిబా కంపెనీ ప్రతినిధులు**



హుజురాబాద్, ఫిబ్రవరి 23: సిద్దిపేట పట్టణంలో ఆదివారం జరిగిన ఓ వివాహ మహోత్సవంలో విదేశీయులు సందడి చేశారు. సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కొత్త రాజశ్రీ శ్రీనివాస్ దంపతుల కుమార్తె రోహిణి వివాహం హుజురాబాద్ పట్టణానికి చెందిన పోతిరెడ్డి శ్రీనివాస్ జానకి దంపతుల కుమారుడు రాహుల్ తో జరిగింది. పెళ్లి కుమారుడు రాహుల్ అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. పెళ్లి కుమారుని తండ్రి పోతిరెడ్డి శ్రీనివాస్ హైదరాబాదు పటాన్చెరు లోని ప్రముఖ సంస్థ విజయ్ ఎలక్ట్రికల్స్ లో జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. విజయ్ ఎలక్ట్రికల్స్ జపాన్ లోని ప్రసిద్ధ తోషిబా కంపెనీకి అనుబంధంగా ఉంది. దీంతో శ్రీనివాస్ ఆహ్వానం మేరకు తోషిబా కంపెని ప్రతినిధులు జపాన్ నుండి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే యూరప్ లోని ఫిన్లాండ్ కు చెందిన యువ జంట కూడా వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. మన సంప్రదాయ దుస్తులు ధరించి.. వివాహ మహోత్సవంలో దాండియా ఆటపాటలతో సందడి చేశారు. ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు వివాహ పద్ధతి తమకెంతో నచ్చాయని, ఆకట్టుకున్నాయని వారన్నారు. ఇక్కడి వివాహ పద్ధతి తమను మంత్రముగ్ధులను చేసాయని అన్నారు. తమ యొక్క అనుభూతులను ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. ఈ వివాహం సిద్దిపేటలోని వి ఎస్ ఎస్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున ప్రముఖులు ఈ వివాహ మహోత్సవానికి హాజరయ్యారు. డాక్టర్ రమాదేవి రామచంద్ర రావు దంపతులు, రాజనర్సు, సిరిమల్ల, నాగరాజు, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పురమ శ్రీకాంత్, డాక్టర్ ఆది శ్రీదేవి, సబ్ రిజిస్ట్రార్ దేవరం భాస్కర్, సిద్దిపేట మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి మాడుగుల రామ్ దామోదర్, తహసిల్దార్ పోతిరెడ్డి రవీందర్, ముజామిల్ అహ్మద్ శంశి, యమ్సాని శ్రీనివాస్, హుజురాబాద్ కు చెందిన 1985 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలిఏరు.

# ఉదయం కాఫీ గుండెకు మేలు



కాఫీ ప్రియులకు శుభవార్త. ఇది గుండె ఆరోగ్యానికీ, ఎక్కువకాలం జీవించటానికి తోడ్పడుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. అయితే ఎంత కాఫీ తాగుతున్నామనేది కాదు, ఎప్పుడు తాగుతున్నామనేది ముఖ్యమని వివరిస్తున్నారు. రోజంతా కాఫీ తాగేవారితో పోలిస్తే ఉదయం పూట కాఫీ తాగేవారికి గుండె జబ్బులతోనే కాకుండా ఇతరత్రా కారణాలతో మరణించే ముప్పూ తగ్గుతున్నట్టు తేలింది మరి. 'మొత్తమ్మీద కాఫీ తాగటంతో గుండెజబ్బు ముప్పు పెరగదని పరిశోధన సూచిస్తోంది. మధుమేహం వంటి కొన్ని దీర్ఘకాల జబ్బుల ముప్పులూ తగ్గుతున్నట్టు కనిపిస్తోంది. శరీరం మీద కెఫీన్ ప్రభావాలను దృష్టిలో పెట్టుకొని రోజులో కాఫీ తాగే సమయం గుండె మీద చూపుతున్న ప్రభావాన్ని తెలుసుకోవటానికి ఈ అధ్యయనం నిర్వహించారు. దాదాపు పదేళ్ల పాటు సాగిన యూఎస్ నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వేలో పాల్గొన్న 40,725 మంది వివరాలను పరిశీలించారు. రోజుకు కనీసం ఒకసారైనా తీసుకునే ఆహారం, పానీయాలను.. అలాగే ఈ సర్వే సమయంలో సంభవించిన మరణాలను, వాటి కారణాలను నమోదు చేశారు. కాఫీ తాగనివారితో పోలిస్తే– ఉదయం కాఫీ తాగేవారికి ఏ కారణంతోనైనా సంభవించే మరణం ముప్పు 16%, గుండెజబ్బుతో తలెత్తే మరణం ముప్పు 31% తక్కువగా ఉంటున్నట్టు తేలింది. అయితే రోజంతా చాలాసార్లు కాఫీ తాగేవారిలో ఇలాంటి ప్రయోజనాలేవీ కనిపించలేదు. ఉదయం కాఫీతో గుండెజబ్బు మరణం ఎందుకు తగ్గుతుందనేది అధ్యయనంలో తెలియరాలేదు. అయితే మధ్యాహ్నం లేదా సాయంత్రం కాఫీ తాగితే జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్), మెలటోనిన్ వంటి హార్మోన్ల మోతాదులు అస్తవ్యస్తమయ్యే ప్రమాదముంది. ఇది వాపు ప్రక్రియ (ఇన్ఫ్లమేషన్), రక్తపోటు వంటి గుండెజబ్బు ముప్పు కారకాలు తలెత్తటానికి దారితీస్తుంది.




## రోజూ వ్యాయామం కుదరడం లేదా..
# వీకెండ్‌లో కానీయండి

రోజూ వ్యాయామం చేయటం కుదరడం లేదా? కనీసం వారాంతాల్లోనైనా చేయండి. రోజూ చేసే వ్యాయామంతో సమానంగా ఇదీ ప్రయోజనాలు కల్పించే అవకాశముందని మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా చేతికి యాక్సిలరోమీటర్లతో కూడిన పరికరాలు ధరించిన సుమారు 90వేల మంది ఆరోగ్య వివరాలను విశ్లేషించారు. వీరిలో రోజూ వ్యాయామం చేసేవారు, వారాంతాల్లో చేసేవారు, అంతగా చేయనివారిని బృందాలుగా విభజించారు. వారానికి 150 నిమిషాల కన్నా తక్కువగా శ్రమ చేసేవారిని అంతగా వ్యాయామం చేయని వర్గంలో చేర్చారు. అందరిలోనూ మానసిక, జీర్ణకోశ, నాడీ సమస్యలతో పాటు మొత్తం 678 జబ్బుల తీరుతెన్నులను పరిశీలించారు. అంతగా వ్యాయామం చేయనివారితో పోలిస్తే– రోజూ చేసేవారితో పాటు వారాంతాల్లో చేసేవారిలోనూ 200కు పైగా జబ్బుల ముప్పు తక్కువగా ఉంటున్నట్టు తేలింది. వ్యాయామ ప్రయోజనాలు అధిక రక్తపోటు, మధుమేహం జబ్బుల విషయంలో మరింత బలంగా ఉండటం విశేషం. రోజూ వ్యాయామం చేసేవారికి అధిక రక్తపోటు ముప్పు 28%, వారాంత వీరులకు 23% తక్కువగా ఉంటోంది. అదే మధుమేహం ముప్పయితే వరుసగా 46%, 43% వరకూ తగ్గుతోంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారితో సమానంగా వారాంత వీరుల్లోనూ ప్రయోజనాలు కనిపించటానికి కారణమేంటి? వ్యాయామ తీరు కన్నా ఎంత వ్యాయామం చేశారనేది కారణం కావొచ్చని భావిస్తున్నారు. వారాంతాల్లో వ్యాయామం చేసేవారికి గుండె, రక్తనాళాల జబ్బుల ముప్పు తక్కువనే విషయం ఇప్పటికే తెలుసు. అయితే వీరికి కిడ్నీ జబ్బుల దగ్గరి నుంచి మూడ్ సమస్యల వరకూ ఇతరత్రా జబ్బుల ముప్పూ తక్కువేనని తాజా అధ్యయనం సూచిస్తోంది.

# పెద్ద పేగుకు పెరుగు రక్ష



తరచూ పెరుగు తినటం జీర్ణకోశం మొత్తాన్ని ఆరోగ్యంగా ఉంచుతుందని.. ఎముకలు గుల్లబారటం, మధుమేహం ముప్పులూ తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇప్పుడు మరో మంచి విషయమూ బయటపడింది. వారానికి రెండు, అంతకన్నా ఎక్కువ కప్పుల పెరుగు తినేవారికి పెద్ద పేగు క్యాన్సర్.. ముఖ్యంగా కుడివైపున వచ్చే క్యాన్సర్ ముప్పు తగ్గుతున్నట్టు తాజా అధ్యయనంలో వెల్లడైంది. పెద్ద పేగులో ఎడమ వైపున వచ్చే క్యాన్సర్ కన్నా కుడి వైపు క్యాన్సర్ తీవ్రమైంది కావటం గమనార్హం. పేగుల్లోని బ్యాక్టీరియా సమతులంగా ఉండటానికి పెరుగులోని బ్యాక్టీరియా తోడ్పడటం వల్ల క్యాన్సర్ ముప్పు తగ్గటానికి వీలవుతోందని భావిస్తున్నారు. ఆహారం, పేగు బ్యాక్టీరియా, పెద్దపేగు క్యాన్సర్ మధ్య గల సంబంధాన్ని ఈ అధ్యయనం మరోసారి గట్టిగా నొక్కి చెప్పింది.



# అతిగా కూర్చుంటే గుండెకు చేటు

గంటలకొద్దీ కదలకుండా కూర్చుంటున్నారా? అయితే గుండెకు చేటు తెచ్చిపెట్టుకుంటున్నట్టే. ఎక్కువసేపు కూర్చొని, ఒరిగి లేదా పడుకొని (రాత్రి నిద్ర కాదు) తక్కువ శక్తి ఖర్చయ్యే పనులతో గడిపేవారికి గుండె వైఫల్యం, గుండె జబ్బుతో మరణించే ముప్పు పెరుగుతున్నట్టు మాస్ జనరల్ బ్రైగమ్ పరిశోధకుల అధ్యయనంలో తేలింది. అతిగా కూర్చునేవారు ఒక మాదిరి నుంచి తీవ్రమైన వ్యాయామాలు చేసినా అవి గుండెజబ్బు ముప్పును తగ్గించుకోవటానికి సరిపోవటం లేదనీ పరిశోధకులు గుర్తించారు. ఉదయమో, సాయంత్రమో బాగానే వ్యాయామం చేస్తున్నాం కదా, ఎక్కువసేపు కూర్చున్నా ఏమీ కాదని చాలామంది భావిస్తుంటారు. ఇది తప్పని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. వ్యాయామాలు, శారీరక శ్రమ చేసినా బద్ధకంగా ఎక్కువసేపు గడిపితే గుండెజబ్బు ముప్పు అలాగే పొంచి ఉంటోందని పరిశోధకులు చెబుతున్నారు. అలాగని నిరాశ పడాల్సిన పనిలేదు. చురుకుగా గడిపే సమయాన్ని పెంచుకుంటే వీటి ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చని పరిశోధకులు భరోసా ఇస్తున్నారు. ఈ అధ్యయనంలో కూర్చుంటున్న సమయానికీ భవిష్యత్ గుండెజబ్బుల ముప్పులకూ మధ్య సంబంధాన్ని విశ్లేషించారు. మెషిన్ లెర్నింగ్ ఆల్గోరిథమ్‌ల సాయంతో బద్ధకం తీరుతెన్నులను పరిశీలించారు. ఎక్కువసేపు కూర్చునేవారికి గుండెలయ తప్పటం, గుండెపోటు, గుండె వైఫల్యం, గుండెజబ్బులతో మరణించే ముప్పులన్నీ పెరుగుతున్నట్టు తేలింది. రోజుకు 10.6 గంటల సేపు కూర్చునేవారికి గుండె వైఫల్యం, గుండెజబ్బుతో మరణించే ముప్పు 40–60% ఎక్కువగా ఉంటున్నట్టు బయటపడింది. అందువల్ల రోజులో కూర్చోవటం తగ్గించి, ఎక్కువసేపు చురుకుగా ఉండటానికి ప్రయత్నించాలని పరిశోధకులు సూచిస్తున్నారు. అతిగా కూర్చోవటం పొగ తాగటంతో సమానమని ఇంతకు ముందూ వెల్లడైంది. తాజా అధ్యయన ఫలితాలు దాన్ని మరింత బలపరుస్తున్నాయి.

# విరాట్ అజేయ సెంచరీ



## పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం..

## చాంపియన్స్ నుంచి ఆతిథ్య జట్టు అవుట్..!

**పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ అజేయంగా సెంచరీతో అజేయంగా నిలిచాడు. విరాట్‌కు ఇది వన్డేల్లో 51వ సెంచరీ కావడం విశేషం. 111 బంతుల్లో 100 పరుగులు చేసి నాటౌట్ నిలిచాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ హాఫ్ సెంచరీతో అలరించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో రాణించిన టీమిండియా చాంపియన్స్ ట్రోఫీలో రెండో విజయాన్ని నమోదు చేసింది. పాక్ విధించిన లక్ష్యాన్ని టీమిండియా 42.3 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసింది. ఐసీసీ టోర్నీలో మరోసారి పాక్‌పై టీమిండియా ఎదురేలేదని నిరూపించింది. ఈ ఓటమితో పాకిస్తాన్ చాంపియన్స్ ట్రోఫీ నుంచి దాదాపుగా వైదొలిగినట్లే.**

**దుబాయి:** దుబాయి వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను బాబర్ ఆజం, ఇమామ్ ఉల్ హక్ తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. ఈ జోడిని హార్దిక్ పాండ్యా విడగొట్టాడు. పాండ్యా బౌలింగ్‌లో బాబర్ వికెట్ కీపర్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. 26 బంతుల్లో ఐదు ఫోర్ల సహాయంతో 23 పరుగులు చేసి బాబర్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ఇమామ్ ఉల్ హక్ రన్ అవుట్ అయ్యాడు. 26 బంతుల్లో 10 పరుగులు మాత్రమే చేశాడు. 47 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను సౌద్ షకీల్, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఇద్దరూ మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. షకీల్ తన వన్డే కెరీర్‌లో నాల్గో అర్ధ సెంచరీ సాధించాడు. ఈ భాగస్వామ్యాన్ని అక్షర్ పటేల్ బ్రేక్ చేశాడు. రిజ్వాన్‌ను అక్షర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 77 బంతుల్లో మూడు ఫోర్లతో 46 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత పాకిస్తాన్ వరుస వికెట్లు కోల్పోయింది. కొద్దిసేపటికే షకీల్ 76 బంతుల్లో ఐదు ఫోర్లతో 62 పరుగులు చేసిన హార్దిక్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. తైబ్ తాహిర్ (4), సల్మాన్ అలీ ఆఘా (19) పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఆ తర్వాత షాహిద్ ఆఫ్రిది డకౌట్ కాగా.. నషీమ్ షా 14, హారీస్ రవుఫ్ 8 పరుగులు చేసి అవుట్ అయ్యారు. కుల్దీప్ మూడు వికెట్లు, హార్దిక్ పాండ్యాకు మూడు, హర్షిత్ రాణా, అక్షర్, జడేజా తలో వికెట్ దక్కింది.

### ధాటిగా టీమిండియా బ్యాటింగ్..

ఇక 242 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 42.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించగా.. ఆది నుంచే రోహిత్ శర్మ పాక్ బౌలింగ్‌పై ఎదురుదాడి చేశాడు. వరుస ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో షాహిన్ ఆఫ్రిది వేసిన ఫుల్ లెన్త్ బాల్‌కు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రోహిత్ 15 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 20 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత శుభ్‌మన్ గిల్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 52 బంతుల్లో ఏడు ఫోర్ల సహాయంతో 46 పరుగులు చేసిన గిల్ అవుట్ అయ్యాడు. రెండో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. గిల్ అవుట్ అయ్యాక బ్యాటింగ్‌కు వచ్చిన శ్రేయాస్ అయ్యర్ విరాట్‌తో కలిసి స్కోర్ బోర్డును పరుగులెత్తించాడు. ఈ క్రమంలోనూ విరాట్, అయ్యర్ ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేశారు. ఇద్దరూ మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. 67 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 56 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. హార్దిక్ పాండ్యా (8), అక్షర్ పటేల్ (3నాటౌట్)తో కలిసి టీమిండియాను గెలుపు తీరాలకు చేర్చాడు. పాక్ బౌలర్లలో షాహిన్ ఆఫ్రిదికి రెండు, అబ్రార్, ఖుష్దిల్ షాకు చెరో వికెట్ దక్కాయి.

### వన్డేల్లో విరాట్ 51వ సెంచరీ..

వన్డేల్లో విరాట్ కోహ్లీ 51వ సెంచరీని నమోదు చేశాడు. 111 బంతుల్లో 100 పరుగులు చేసిన తర్వాత అతను నాటౌట్‌గా నిలిచాడు. అయితే, ఒక దశలో పాకిస్తాన్ విరాట్ సెంచరీ చేయకుండా ఉండటానికి కుట్ర చేసినట్లుగా అనిపించింది. షాహిన్ ఆఫ్రిది పదేపదే వైడ్లు వేయడంతో సెంచరీని అడ్డుకునేందుకు ప్రయత్నించినట్లుగా అంతా భావించారు. 43వ ఓవర్‌లో భారత్ గెలిచేందుకు నాలుగు పరుగులు అవసరం కాగా.. కోహ్లీ సెంచరీ చేసేందుకు ఐదు పరుగులు అవసరం. 43వ ఓవర్ మొదటి బంతికి కోహ్లీ ఒక పరుగు తీశాడు. అక్షర్ ఆ తర్వాత బంతికి ఒక పరుగు తీయగా.. మూడో బంతిని విరాట్ ఫోర్‌గా మలిచి సెంచరీని పూర్తి చేసుకోగా.. టీమిండియా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. విరాట్ కోహ్లీ వన్డేల్లో 14వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. వన్డేల్లో వేగంగా 14వేల పరుగులు చేసిన క్రికెటర్‌గా ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. కోహ్లీ 287 వన్డే ఇన్నింగ్స్‌లో 14వేలు పూర్తి చేసి.. టీమిండియా దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ చేసి.. ఈ మైలురాయిని అందుకున్నాడు. హారిస్ రవూఫ్ బోలింగ్‌లో ఫోర్ కొట్టిన విరాట్.. టీమిండియా మాజీ ప్లేయర్ సచిన్, శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కరను అధిగమించాడు.

### టోర్నీ నుంచి దాదాపుగా పాక్ అవుట్..



చాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య జట్టు పాకిస్తాన్ ఆశలు అడియాశలయ్యాయి. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా విజయం సాధించి.. రేసులో ఉండాలని భావించిన పాకిస్తాన్‌కు నిరాశే ఎదురైంది. టీమిండియాపై పరాజయంతో టోర్నీపై ఆశలు గల్లంతయ్యాయి. డిపెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన ఆ దేశానికి తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఘోర పరాజయం పాలైంది. టోర్నీలో నిలువాలంటే.. టీమిండియాపై తప్పనిసరిగా సరిగా గెలువాల్సిన పరిస్థితి. ఈ మ్యాచ్‌లో విజయంతో టీమిండియా సెమీస్‌కు చేరువైంది. అదే సమయంలో, పాకిస్తాన్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి దాదాపుగా నిష్క్రమించింది. లేదంటే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. గ్రూప్-ఏలో పాయింట్ల పట్టికలో నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నది. పాకిస్తాన్ నాలుగో స్థానంలో ఉన్నది. ఆడిన రెండు మ్యాచుల్లోనూ ఘోర పరాజయం పాలైంది. పాకిస్తాన్ ఈ నెల 27న బంగ్లాదేశ్‌తో తలపడనున్నది. టీమిండియా మూడో మ్యాచ్‌ను మార్చి 2న న్యూజిలాండ్‌తో ఆడుతుంది.





# ఛాన్స్ వస్తే ముద్దు సీన్స్ చేస్తా

## : రీతూవర్మ

‘మజాకా’తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటి రీతూ వర్మ. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఆన్‌స్క్రీన్ ముద్దు సన్నివేశాలకు తాను వ్యతిరేకం కాదన్నారు. అవకాశం వస్తే కిస్, హగ్ సన్నివేశాల్లో యాక్ట్ చేస్తానని అన్నారు. “ముద్దు సన్నివేశాలకు సంబంధించిన చిత్రాల్లో నాకు అవకాశం రాలేదు. కథ డిమాండ్ చేస్తే అలాంటి సన్నివేశాల్లో యాక్ట్ చేయడానికి నేను ఏమాత్రం ఇబ్బందిపడను. ఈ అమ్మాయి ఇలాంటి పాత్రలు చేయదని కొంతమంది ఓ నిర్ణయానికి వచ్చేస్తారు. ఆ కారణంతోనే నా వద్దకు అలాంటి కథలు రావడం లేదు అనుకుంటా” అని రీతూవర్మ చెప్పారు. తన గత చిత్రం ‘స్వాగ్’ ఫెయిల్యూర్‌పై మాట్లాడుతూ.. “ఆ సినిమా అందరికీ సంబంధించినది కాదని మేము ముందు నుంచే అనుకున్నాం. ఆ కథలో ఉన్న తీవ్రత చాలామందికి అర్థం కాలేదు. అయినా, ఫర్వాలేదు. ఎందుకంటే, మనం నటించే అన్ని సినిమాలు ప్రేక్షకులు ఆదరించాలని లేదు కదా. ఒక నటిగా ఆ సినిమా చేసినందుకు నేను మాత్రం సంతృప్తిగానే ఉన్నా” అని అన్నారు. ‘పెళ్లి చూపులు 2’ గురించి ఆమె మాట్లాడారు. “‘పెళ్లి చూపులు’ నాకు ప్రత్యేకమైన చిత్రం. స్నేహితులంతా కలిసి చిన్న బడ్జెట్‌లో సినిమా చేశాం. ఫలితం ఎలా ఉంటుందనేది మేము ఎప్పుడూ ఊహించలేదు. ఒక మంచి సినిమా చేస్తున్నామనే నమ్మకంతో దానిని పూర్తి చేశాం. రిలీజ్ అయ్యాక అది మా అందరి జీవితాలను మార్చేసింది. విజయ్ దేవరకొండ ఇంత పెద్ద స్టార్ అవుతాడనుకోలేదు. కానీ, అతను తప్పకుండా సక్సెస్ అవుతాడనుకునేదాన్ని. తరుణ్ భాస్కర్ ప్రస్తుతం ‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్ రాస్తున్నారు. ‘పెళ్లి చూపులు 2’ కూడా ఆయన తెరకెక్కిస్తే బాగుంటుందని నా భావన. అవకాశం వస్తే విజయ్, నేను కలిసి యాక్ట్ చేస్తాం”అని తెలిపారు. ‘మజాకా’ చిత్రంలో సందీప్ కిషన్ హీరోగా నటించారు. నక్కిన త్రినాథ్‌రావు దర్శకుడు. ఫిబ్రవరి 26న విడుదల కానుంది.



# ప్రత్యేక గీతంలో చిందేస్తున్న పూజ

తమిళ చిత్రసీమలో వరుస సినిమాలతో జోరు చూపిస్తోంది నటి పూజా హెగ్డే. ప్రస్తుతం ఆమె.. సూర్య కలిసి నటించిన ‘రెట్రో’ విడుదలకు సిద్ధమవుతుండగా.. విజయ్‌తో చేస్తున్న ‘జన నాయగన్’ చిత్రీకరణ దశలో ఉంది. ఈలోపే రజనీకాంత్ – లోకేశ్ కనగరాజ్ కలయికలో రూపొందుతున్న ప్రతిష్మాత్మక చిత్రం ‘కూలీ’లో ప్రత్యేక గీతం చేసే అవకాశాన్ని అందిపుచ్చుకుంది. ఇప్పుడీ పాట కోసం పూజా సెట్లోకి అడుగు పెట్టినట్లు సమాచారం. దీనికోసం చిత్ర బృందం ప్రత్యేకంగా ఓ భారీ సెట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అందులోనే ఈనెలాఖరు వరకు పాట చిత్రీకరణ కొనసాగనుందని తెలిసింది. హుషారుగా సాగే ఈ మాస్ గీతానికి అనిరుధ్ స్వరాలు సమకూర్చారు. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ డ్రామాలో.. రజనీ మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఆమిర్ ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఆగస్టులో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది.



## ఇది నిజంగా నా అదృష్టం : తమన్నా

నటి తమన్నా ప్రధాన పాత్రలో యాక్ట్ చేస్తోన్న చిత్రం ‘ఓదెల 2’. సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో అశోక్ తేజ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మహా కుంభమేళా వేదికగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఇందులో భాగంగా తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహా కుంభమేళా వేదికగా సినిమా టీజర్ విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సంతోషంతో మాటలు రావడం లేదని చెప్పారు. జీవితంలో ఒక్కసారే ఇలాంటివి జరుగుతాయని వెల్లడించారు. “జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది. కాశీలో ఈ సినిమా ప్రారంభించిన నాటి నుంచి ఇందులో మ్యాజిక్ ఉందనే భావన కలిగింది. కాశీ, హైదరాబాద్‌తోపాటు పలు ప్రాంతాల్లో ఈసినిమా షూట్ చేశాం. సంపత్ విజువలైజేషన్ వల్లే ఈసినిమా సిద్ధమైంది. సంపత్‌తో నేను చేస్తోన్న నాలుగో సినిమా ఇది. ఇది మాకు చాలా ప్రత్యేకమైన చిత్రం. ఇందులో జరిగే సన్నివేశాలను ప్రేక్షకులు ఏమాత్రం ఊహించలేరు. సినిమా విషయంలో మేము ఏదైతే మ్యాజిక్ ఫీలయ్యామో ప్రేక్షకులు సైతం అదే ఫీలవుతారని ఆశిస్తున్నా.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com